క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



మరుపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ ఆస్మా ఫర్హీన్

గజపతినగరం/గజపతినగరం రూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు మండలంలోని మరుపల్లి, రామన్నపేట, కెంగువ, లోగిశ తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ ఆస్మా ఫర్హీన్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన భద్రత కల్పించేందుకు పోలింగ్ కేంద్రాల పరిశీలనతో పాటు సమస్యాత్మక గ్రామాలను సందర్శిస్తున్నామని చెప్పారు. ఆమె వెంట సీఐ ఎస్.ప్రభాకరరావు, ఎస్ఐ యు.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



బాధితురాలికి నగదు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

వేపాడ: మండలంలోని వల్లంపూడి గ్రామానికి చెందిన కొమ్మునాపల్లి రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం వేపాడ గ్రామానికి చెందిన గోల్డెన్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు గురువారం రూ.10,200 అందజేశారు. స్వచ్ఛంద సంస్థ సభ్యులకు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

అవగాహన తప్పనిసరి



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కొత్తవలస: నేత్ర సంబంధిత వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆప్తాల మిస్ట్ సీహెచ్ ఈశ్వరరావు అన్నారు. వియ్యంపేట పీహెచ్‌సీ పరిధిలో గ్లకోమా కంటి వ్యాధిపై గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 40 సంవత్సరాలు దాటిన వారందరూ తప్పనిసరిగా నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కళ్లకు ఎటువంటి గాయాలైనా వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ,, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతే సీఎం లక్ష్యం



వావిలపాడులో మహిళలతో మాట్లాడుతున్న మహిళా ప్రజాప్రతినిధులు

వేపాడ: మహిళా సాధికారతే సీఎం జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని పలువురు మహిళా ప్రతినిధులు అన్నారు. మండలంలోని వావిలపాడులో మహిళా దినోత్సవాల్లో భాగంగా గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, వావిలపాడు సర్పంచ్ బీల రాజేశ్వరి, బానాది సర్పంచ్ కర్రి యశోద, మహిళా నాయకురాలు దొగ్గ స్వప్న మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్న బొత్స ఝూన్సీ, ఎమ్మెల్యేగా పోటీచేయనున్న కడుబండి శ్రీనివాసరావు విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, ఉప సర్పంచ్ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న నాయకులు

చీపురుపల్లి: పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. మండలంలోని పి.కె.పాలవలస గ్రామంలో గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ అయి దేళ్లలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. పథకాలు పారదర్శకంగా అందాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసు కున్నా రు. మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ, ఇప్పిలి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత

- వైఎస్సార్ చేయూత సంబరాల్లో ఎమ్మెల్యే కడుబండి
- వేలాదిగా హాజరైన మహిళలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



చేయూత సంబరాలకు హాజరైన మహిళలు

శృంగవరపుకోట: మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాల ద్వారా చేయూత ఇచ్చారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో వైఎస్సార్ క్రాంతి పథం కో–ఆర్డినేటర్ ఆదయ్య ఆధ్వర్యంలో మండల స్థాయి వైఎస్సార్ చేయూత సంబరాలు గురువారం నిర్వహించారు. ముందుగా ఏపీ ఎం సురేష్‌కుమార్ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడు బండి వేలాదిగా వచ్చిన మహిళలను ఉద్దేశిం చి మాట్లాడుతూ మహిళలతోనే కుటుంబాల బాగుసాధ్యమని నమ్మిన వ్యక్తి సీఎం జగన్ అని, అందుకే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అధికశాతం మహిళలకే వర్తించేలా చేశారని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ నెరవేర్చారని, చెప్పని వాటిని కూడా చేశారన్నారు. 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఏటా రూ.18, 750 చొప్పున వరుసగా నాలుగేళ్లుగా అందించారని అన్నారు.డ్వాక్రా సంఘాలకు 2019 ఎన్నికల సమయానికి బ్యాంకుల్లో ఉన్న రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని వైఎస్సార్ ఆసరా పథకం పేరిట సీఎం జగన్ శతశాతం అమలు చేశా రని, నాలుగు విడతల్లో మహిళల ఖాతాల్లో డబ్బులను ప్రభుత్వం జమచేసిందన్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్ర బాబునాయుడు డ్వాక్రా, రైతు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా మహిళలు, రైతులను నిలువునా ముంచారని గుర్తు చేశారు. మోసం చేయడమే చంద్ర బాబు నైజమని, ఆ విషయం ప్రజలు మరిచిపోవద్దన్నారు. నిత్యం పేదల సంక్షే మం కోసం ఆలోచిస్తూ ఎమ్మెల్యేలను మీగడప వద్దకు పంపి మీ యోగక్షేమాలు తెలుసుకోమని చెప్పిన జగన్ లాంటి ముఖ్యమంత్రిని గతం లో ఎప్పుడైనా చూశారా అంటూ మహిళలను ఎమ్మెల్యే ప్ర శ్నిం చారు. సీఎం జగన్‌ను అంతా ఆశీర్వదించాలని కోరారు. జీసీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి మాట్లాడుతూ సీఎం జగన్ పేదలు, మహిళల పక్షపాతి అ ని అన్నారు. మహిళలకు సాయం నుంచి సాధికారత వరకు, చదువుల నుంచి చట్టసభల్లో సీట్ల వరకూ అన్నింటా అగ్రతాంబూలం ఇచ్చిన నిజమైన అన్న జగన్ అని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం మళ్లీ జగనన్న ను సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం లబ్ధిదారులకు రూ.10,71,18,750 నమూనా చెక్‌ను ఎమ్మెల్యే, తదితరులు అందజేశారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు, ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీలు పినిశెట్టి వెంకటరమణ, సుబ్బలక్ష్మి, పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు. సభానంతరం భోజనాలను ఎమ్మెల్యే పర్యవేక్షించారు.

పథకాలన్నీ అందాయి..



వైఎస్సార్ చేయూత, ఆసరా, అమ్మ ఒడి, రైతుభరోసా తదితర పథకాలన్నీ మాకు అందాయి. పథకాల కోసం ఎవరి దగ్గరికీ తిరగలేదు, రూపాయి లంచం ఇవ్వలేదు. వలంటీర్లు మా ఇంటి కొచ్చి మీకు 40 ఏళ్లు నిండాయని, చేయూత పథకానికి దరఖాస్తు చేస్తామని సంతకాలు చేయించుకుని పథకం మంజూరు చేశారు. ఇప్పటికి రెండు దపాలు రూ.18,750 చొప్పున అందుకున్నాను.

– సీహెచ్. కృష్ణమ్మ,
తలారి గ్రామం, ఎస్.కోట మండలం

అప్పుల బాధతప్పింది..



నాకు ఇప్పటికి వరుసగా నాలుగేళ్లు వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రూ.18,750 చొప్పున ప్రభుత్వం అందజేసింది. చేయూతతో పాటు ఇతర పథకాల ద్వారా అందిన ఆర్థిక సహాయంతో మా అవసరాలు తీరాయి. చాలా వరకు అప్పులు బాధ తప్పింది. ఎక్కడా ఎలాంటి అవకతవకలు లేకుండా పథకాలు అందిస్తున్నారు.

– గేదెల ముత్యాలమ్మ,
పోతనాపల్లి గ్రామం, ఎస్.కోట మండలం

యల్లారమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు



యల్లారమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు



అమ్మవారిని దర్శించుకుంటున్న జెడ్పీటీసీ గొర్లె సరయు, దంపతులు

జామి: ఉత్తరాంధ్రలో ప్రశిద్ధిగాంచిన జామిలోని యల్లారమ్మ దర్శనానికి భక్తులు గురువారం పోటెత్తారు. జాతరకు రెండు రోజులు ముందు నుంచే ఆలయానికి భక్తులు తాకిడి పెరిగింది. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, గాజులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అమ్మవారిని జెడ్పీటీసీ గొర్లె సరయు దంపతులు దర్శించుకున్నారు. దేవదాయ శాఖ ఈఓ ప్రసాద్‌రావు, ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

'గడప గడపకూ సంక్షేమం'



గజపతినగరం: కరపత్రాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, వైస్ సర్పంచ్, తదితరులు



బొండపల్లి: వెదురువాడలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గజపతినగరం: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు 'గడప గడపకూ సంక్షేమం ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరవ కొండమ్మ, వైస్ సర్పంచ్ కర్రి రాము నాయుడు, గృహసారథులు, వలంటీర్లు, తదితరులందరూ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ కొండమ్మ మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఒక్కో కుటుంబానికి ఎంతమేర లబ్ధి చేకూరినదీ వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వలంటీర్లు రాము, ప్రసాద్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పథకాల అమలు

బొండపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు అందాయని, సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎం.వెంకిరాజు అన్నారు. మండలంలోని వెదురువాడ గ్రామంలో గురువారం 'గడప గడపకూ సంక్షేమం' నిర్వహించారు. సర్పంచ్ కిలా పైడిరాజు, ఎంపీటీసీ ఎం.సత్యవతి, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కుటుంబాల వారీగా సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



బాధితుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: మండలంలోని వసాది గ్రామానికి చెందిన కోరుపోలు వెంకటరావు బ్రెయిన్ ట్యూమర్ సమస్యతో కొంత కాలంగా బాధపడుతున్నారు. ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూడాలని బాధితుడి కుటుంబ సభ్యులు గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యను కోరారు. ఎమ్మెల్యే సిఫార్సు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి బాధితుడికి రూ. 3లక్షలు మం జూరయ్యాయి. సంబంధిత చెక్కును బాధితుడికి ఎమ్మెల్యే అప్పలనరసయ్య విజయనగరంలోని తన నివాసంలో గురువారం అందజేశారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, సర్పంచ్ బండారు సూర్యారావు, నాయకులు పి.నారాయణమూర్తిరాజు, లోకవరపు ఆదినారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



చీపురుపల్లిరూరల్(గరివిడి): విద్యార్థులకు పరీక్షల సామగ్రి అందజేస్తున్న కేసలి అప్పారావు, తదితరులు



గుర్ల: పాలవలసలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న ఎంపీపీ ప్రమీల, సన్యాసినాయుడు



శృంగవరపుకోట: ధర్మవరంలో విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేస్తున్న శ్రీహర్ష

గుర్ల: మండలంలోని పాలవలస హైస్కూల్ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ధీరఫౌండేషన్ సమకూర్చిన ప్లాంక్‌లు, జామెట్రీ బాక్సులు, పెన్నులను ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు గురువారం అందజేశారు. ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని విద్యార్థులకు వారు సూచించారు.

ధీర ఫౌండేషన్ సేవలు అభినందనీయం

చీపురుపల్లిరూరల్(గరివిడి): ధీర ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. గరివిడి మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలోని పదోతరగతి విద్యార్థుల కోసం ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొత్స సందీప్‌బాబు సమకూర్చిన పరీక్షల సామగ్రి (ప్లాంక్‌లు, జామెట్రీ బాక్సులు,పెన్నులు)ని గురువారం అప్పారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. జిల్లా ఆహార భద్రత విజిలెన్స్ కమిటీ సభ్యురాలు పద్మలత, ఎంఈఓ పి.రామారావు, ధీర ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రామునాయుడు ట్రస్టు ఆధ్వర్యంలో..

శృంగవరపుకోట: మండలంలోని ధర్మవరం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి మోడి శ్రీహర్ష తన తండ్రి మోడి రామునాయుడు జ్ఞాపకార్థం 10వ తరగతి విద్యార్థులకు రామునాయుడు మెమోరియల్ ట్రస్టు తరపున రూ.12వేలు విలువ చేసే రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు, తదితర సామగ్రి గురువారం అందజేశారు. శ్రీహర్ష మాట్లాడుతూ పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాల నుంచి అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు పారితోషికాలు అందిస్తామని ప్రకటించారు.

జాతీయ లోక్ అదాలత్ రేపు

శృంగవరపుకోట: స్థానిక కోర్టులో ఈనెల 16వ తేదీన జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తున్నట్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి, సెకెండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ అప్పలనాయుడు గురువారం ఓ ప్రకట నలో తెలిపారు. లోక్ అదాలత్‌లో రాజీ అవదగ్గ సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, తదితర కేసులను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కక్షిదారులు అదాలత్ సేవల ను వినియోగించుకోవాలని, న్యాయవాదులు, బ్యాంకర్లు, పోలీస్ తదితర శాఖల ఉద్యోగులు ఎక్కువ కేసుల పరిష్కారానికి సహకారం అందించాలని కోరారు.

గంట్యాడ డీటీగా మూర్తి



బాధ్యతలు స్వీకరిస్తున్న డీటీ మూర్తి

గంట్యాడ: మండల డిప్యూటీ తహసీల్దార్(డీటీ)గా ఏ.వి.డి.ఎస్.ఎస్.ఎన్. మూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లిమర్ల సీఎస్‌డీటీగా పనిచేసిన ఈయన డెప్యూటేషన్‌పై డీటీగా ఇక్కడికి వచ్చారు. ఇదివరకు ఇక్కడ డీటీగా పనిచేసిన స్వర్ణకుమార్ విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల డీటీగా బదిలీపై వెళ్లారు.

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ శిరీష, నాయకులు

చీపురుపల్లి: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందని జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష అన్నారు. అలజంగి పంచాయతీ పరిధిలోని ఆర్థివలస గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలు, ఎంపీ నిధులు రూ.2.5 లక్షలు, పంచాయతీ నిధులు రూ.7.5 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ను గురువారం ఆమె ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దనరావు, వైఎస్సార్‌సీపీ నాయకుకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, రఘుమండ త్రినాథ్, రేవల్ల సత్తిబాబు, ముల్లు పైడిరాజు, ఇప్పిలి తిరుమల, బవిరి రవి, ముల్లు ఈశ్వరరావు, రాము, కిశోర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు



పోరలిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

దత్తిరాజేరు: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని గజపతినగరం సీఐ ప్రభాకరరావు ప్రజలను కోరారు. మండలంలోని పెదమానాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో పోరలి, ఇంగిలాపల్లి, ఎస్.భూర్జవలస స్టేషన్ పరిధిలో చౌదంతివలస, కె.కృష్ణాపురం గ్రామాల్లో గురువారం సాయంత్రం కేంద్ర,రాష్ట్ర పోలీసు బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్.భూర్జవలస ఎస్ఐ లక్ష్మీ ప్రసన్నకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తగాదాలకు దూరంగా ఉండాలి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్.భూర్జవలస ఎస్ఐ లక్ష్మీప్రసన్నకుమార్ తెలిపారు. గురువారం ఆయన స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. రాజకీయపార్టీల నాయకులు పార్టీల పరంగా ఎవరి ప్రచారం వారు నిబంధనల మేరకు చేసుకోవాలని, తగాదాలు సృష్టిస్తే మాత్రం చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టిపెట్టామని చెప్పారు.

పంచాయతీ కార్యదర్శుల హర్షం



ఎమ్మెల్యే అప్పలనరసయ్యను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

గజపతినగరం: గ్రామపంచాయతీ కార్యదర్శులకు డీడీఓ అధికారం ఇస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంపై పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మె ల్యే బొత్స అప్పలనరసయ్యను స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల గ్రేడ్–5 పంచాయతీ కార్యదర్శులు గురువారం కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ కార్యదర్శులకు పంచాయతీ కార్యదర్శుల మాదిరిగా గ్రేడ్–1,2,4 తరహాలో అధికారాలు ప్రాప్తించనున్నా యని సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి తమ కృతజ్ఞతలు తెలిపాలని ఎమ్మెల్యే అప్పలనరసయ్యను కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు గార తవుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కె.ఆదినారాయణ, సీనియర్ నాయకులు బెల్లాన త్రినాథరావు, మండల సురేష్, డి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిరసన



నిరసన తెలియజేస్తున్న సీఐటీయూ నాయకులు

చీపురుపల్లి రూరల్ (గరివిడి): కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తోందని సీఐటీయూ మండల కార్యదర్శి ఎ. గౌరినాయుడు అన్నారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం తీరును ఖండిస్తూ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు, కార్మికులకు అన్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గంట్యాడ అప్పలరాజు, ఉత్తరావల్లి ప్రకాశ్, తాళ్లపూడి సాంబ, పిసిని చిన్నప్పనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

బొండపల్లి: మండలంలోని బి.రాజేరు గ్రామంలోని నాగరాజు చెరువులో చేపడుతున్న ఉపాధి పనులను ఎంపీడీఓ ఎస్. హరిహ రరావు గురువారం పరిశీలించారు. వేతనదారుల మస్టర్ల సీట్లను తనిఖీ చేశారు.ఈ సంద్భర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతీ వేతనదారుడికి పని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. పనిప్రదేశంలో తప్పనిసరిగా వేతనదారులకు నీడ కోసం టెంట్లు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని మేట్లకు చెప్పారు.

ఘనంగా.. బంగారమ్మతల్లి పండగ



వేపాడ: బొద్దాంలో బంగారమ్మ అమ్మవారి ఘటాలను ఊరేగిస్తున్న భక్తులు

వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామంలో బంగారమ్మ తల్లి పండగను గ్రామస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పు వాయిద్యాలతో గ్రామస్తు లు అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఎల్.కోటలో..



లక్కవరపుకోట: అమ్మవారి ప్రతిమలను ఊరేగిస్తున్న భక్తులు

లక్కవరపుకోట: మండల కేంద్రంలో బంగారమ్మతల్లి పండగను జాలారి కులస్తుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారి గుడిని,విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామస్తులు ఉదయం నుంచే పూజలు చేశారు. మధ్యాహ్నం అమ్మవారి ప్రతిమలను మేళతాళాలతో ఊరేగించారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

వేపాడ: మండలంలోని కొండగంగుబూడిలో అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని మండల పరిషత్ నిధులు రూ.2లక్షలతో ఇటీవల మరమ్మతులు చేశారు. ఈ భవనాన్ని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు గురువారం ప్రారంభించారు. స్థానిక నాయకులు మెరపల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.